# శ్రీశైలం ప్రాజెక్టులో చిరుత పులి సంచారం

- రెండు జాతి కుక్కలను చంపిన చిరుత
- భయాందోళనలో గ్రామ ప్రజలు.. అప్రపత్తంగా ఉండాలన్న అటవీశాఖ అధికారులు



శ్రీశైలం ప్రాజెక్టులో చిరుతపులి సంచరిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో శ్రీ రామాలయం దేవాలయం సమీపంలోని ఓ గృహంలోకి ప్రవేశించి రెండు జాతి కుక్కలను చంపివేసిన సంఘటన చోటు చేసుకుంది. ఆ గృహంలో నివాసముండే నాదెళ్ల శివ కుమార్ అనే వ్యక్తి తెలిపిన వివరాల మేరకు రాత్రి 10 గంటల సమయంలో చిరుత ఇంటి ఆవరణంలోనికి ప్రవేశించి ఒక కుక్కను అక్కడే చంపివేసి మరొక కుక్కను నోట కరచి తీసుకెళుతున్న దృశ్యాలను గురువారం ఉదయం సీసీ

మిగతా 2లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 26 జులై 2024 పేజీలు 8

### శ్రీశైల జలాశయాన్ని తాకిన

# తుంగభద్ర జలాలు

- భారీగా ప్రవహిస్తున్న వరద నీరు
- 855.20 అడుగులకు చేరిన డ్యామ్ నీటిమట్టం
- తెలంగాణ విద్యుత్ కేంద్రంలో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి



శ్రీశైలం జలాశయం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాలైన జూరాల, తుంగభద్ర నదుల ద్వారా శ్రీశైల జలాశయానికి భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. ఇప్పటిదాకా శ్రీశైలం జలాశయానికి జూరాల ప్రాజెక్టు ద్వారానే వరదనీరు వచ్చి చేరుతుంది. టీబీ డ్యాంకు వరద నీరు భారీగా వరద నీరు వస్తున్నాడంతో గేట్లను తెరిచి నీటి విడుదలను ప్రారంభించారు. ఈ క్రమంలో సుంకేసుల ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం ప్రాజెక్టును గురువారం మధ్యాహ్నం తుంగభద్ర జలాలు తాకాయి. జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 2,29,908 క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 22,697 క్యూసెక్కులు,సుంకేసుల ద్వారా 2095 క్యూసెక్కులు మొత్తంగా 2,54,700 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికి చేరింది దీంతో డ్యాం నీటి మట్టం క్రమంగా

మిగతా 2లో

- మూడు మోటర్లతో ఎస్ఎస్ ట్యాంకుకు నీరు పంపింగ్
- పట్టణ ప్రజలకు నీటి సమస్య ఉండదు.. మున్సిపల్ ఎంఈ



ఎస్ఎస్ ట్యాంకులో నీటిని పంపింగ్ చేస్తున్న దృశ్యం

**ఆదోని, మేజర్ న్యూస్:** పట్టణప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకముందే ఎల్లెల్సీ కెనాల్‌లో తుంగభద్ర నీరు పరవళ్లు తొక్కాయి. తాగునీటి సమస్య పట్టణ ప్రజలకు ఇక ఉండదని అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం ఎల్లెల్సీ కాల్వకు తుంగభద్ర నీరు భారీ ఎత్తున వచ్చి చేరాయి. ఎస్ఎస్ ట్యాంకులో మరో 14రోజులకు సరిపడే నీరు ట్యాంకులో ఉన్నప్పటికీ తుంగభద్ర నీరు పెద్ద ఎత్తున రావడం శుభపరిణామని పురపాలక అధికారులు భావిస్తున్నారు. వచ్చిన నీటిని వెంటనే అధికారులు పంపింగ్ చేసే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. గురువారం కెనాల్ నుండి ఎస్ఎస్ ట్యాంకుకు మూడు మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తున్నారు. 70శాతం ట్యాంకులో నీటిని నిల్వ ఉంచేందుకు అధికార గళం

మిగతా 2లో

## ఎల్లెల్సీ కెనాల్‌లో

# పరవళ్ళు తొక్కుతున్న నీరు



కెనాల్‌లో పరవళ్ళు తొక్కుతున్న నీరు

### కృష్ణమ్మ ఒడిలోకి

# సంగమేశ్వరుడు

**కొత్తపల్లి, మేజర్ న్యూస్:** శ్రీశైల జలాశయంలోకి ఎగువ ప్రాంతాల నుంచి గత రెండు రోజుల నుంచి అధిక నీరు వచ్చి చేరుతుండడంతో సప్తనదుల సంగమంలో ఉన్న సంగమేశ్వరుడు కృష్ణమ్మ ఒడిలోకి పూర్తిగా ఒదిగి పోనున్నాడు. గురువారం సంగమేశ్వర ఆలయ శిఖరం వరకు పూర్తిగా మునిగి శిఖర దర్శనం కనువిందు చేసింది. ప్రస్తుతం జలాశయంలో 856 అడుగుల నీటి మట్టం చేరుకుంది. మరో నాలుగు అడుగుల నీరు చేరినట్లయితేఆలయం పూర్తిగా నీటిలో మునిగి కొన్ని నెలలపాటు కృష్ణా నదిలోనే మునిగి జలాదివాసమై

మిగతా 2లో



నీట మునుగుతున్న సంగమేశ్వర ఆలయం

# భారత క్రీడాకారులకు మద్దతుగా ర్యాలీ

- పతకాల ఆశతో ఉన్నాం..టీజీ.వెంకటేష్
- పతకాలతో వస్తే మాకు స్ఫూర్తి..డాక్టర్ శంకర్‌శర్మ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ప్యారిస్ ఒలంపిక్స్‌లో భారత క్రీడాకారులు సత్తా చాటి భారతావనికి వన్నె తెస్తారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. ఒలంపిక్స్‌లో భారత క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షిస్తూ గురువారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని టీజీ వెంకటేష్‌తో పాటు, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ, ఏపీఎస్పీ బెటాలియన్ డీఎస్పీ షేక్‌మహబూబ్‌బాష,రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి బొల్లవరం రామాంజనేయులు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు

మిగతా 2లో



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న టీజీ. వెంకటేష్

## తుంగభద్ర డ్యాం 20 గేట్లు ఎత్తి నదికి నీరు విడుదల

- 1.5 అడుగుల మేర 50 వేల క్యూసెక్కుల నీరు విడుదల

**హొళగుంద,మేజర్‌న్యూస్:** కర్ణాటక విజయనగర (హోస్పేట్) జిల్లా వద్ద తుంగబద్ర జలాశయం నుండి గురవారం ఒకటిన్నర అడుగుల మేర వరకు 20 గేట్లను ఎత్తి నదికి నీటిని విడుదల

మిగతా 2లో



డ్యాం 20 గేట్ల ద్వారా నదికి పారుతున్న నీరు

### రహదారుల పై ప్రమాదాల నివారణకు

# చర్యలు తీసుకోవాలి



2లో

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**SANTHIRAM ENGINEERING COLLEGE (AUTONOMOUS)**
Approved by A.I.C.T.E - New Delhi:
Permanently Affiliated to JNTUA, Ananthapuramu
Accredited by NAAC "A" Grade, Accredited by NBA (ECE & CSE)
An ISO 9001:2015 Certified Institution, 2(f) & 12(B) recognition by UGC Act,1956
NH-40, Nandyal- 518501 :: NANDYAL Dist.A.P.

**ADMISSION NOTIFICATION FOR FIRST YEAR B.TECH FOR CATEGORY- B - NRI SEATS (Ph No:9866308475, 9989129091)**

| B.Tech Course | 15% Category -B -NRI Seats | Tuition Fee Details |
|---|---|---|
| CSE | 45 | 5000 US Dollars |
| CSE (Data Science) (CSD) | 18 | |
| CSE (Artificial Intelligence and Machine Learning) (CSM) | 18 | |
| ECE | 18 | |

Application form can be downloaded from the College Website or obtained from the Office of the College. The Last Date for submission of application along with the required documents in person or through email: **catbadmissions2024@srecnandyal.edu.in** is **27.07.2024.** These admissions are subject to ratification by the competent authority. Further details see the College website: **www.srecnandyal.edu.in.**
PRINCIPAL

## శ్రీశైలం ప్రాజెక్టులో చిరుత పులి సంచారం

(మొదటి పేజీ తరువాయి)

కెమెరాలు గుర్తించినట్లు ఒక్కొక్క కుక్క రూ.25 వేలు విలువ చేస్తాయనీ ఆయన పేర్కొన్నారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం చేరవేసినట్లుతెలిపారు.కాగా శ్రీశైలం ప్రాజెక్టులో ఇప్పటివరకు శివారు ప్రాంతాల్లోనే చిరుత సంచరిస్తూ కుక్కలను చంపి వేసిన ఘటనలు అనేకం చోటు చేసుకుంటే ప్రస్తుతం గ్రామంలోని రామాలయం దేవాలయం సమీపంలో సంచరించటం స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుంది.గత కొద్దిరోజుల క్రితమే శ్రీశైలం డ్యాంకు వెళ్లే రహదారిలో కూడా పలుమార్లు చిరుత సంచారాన్ని పలువురుగుర్తించారు. నిత్యం రాత్రివేళలో శ్రీశైలం డ్యాంపై విధులు నిర్వహించే పోలీసులు, జలవనరుల శాఖ ఉద్యోగులు అలాగే లింగాలగట్టు గ్రామ మత్స్యకారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.తరచుగా చిరుత సంచరిస్తుందని ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే అటవీ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఈ విషయమై అటవీశాఖ అధికారులను వివరణ కోరగా అటవీ ప్రాంతం కావడంతో చిరుత సంచరిస్తుందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

## తుంగభద్ర డ్యాం 20 గేట్లు ఎత్తి నదికి నీరు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

చేశారు.జలాశయం పూర్తిగా గరిష్ట నీటి మట్టంకు చేరుకొవడంతో ఎగువ ప్రాంతాల నుండి 75 వేల క్యూసేక్స్‌లపైగా వస్తున్న వరద నీటిని ఆధారంగా 50 వేల క్యూసేక్స్‌ల నీటిని నదికి విడుదల చేస్తున్నారు.విడుదల చేసిన నీరు నదికి పరవళ్ళు తోక్కుతూ పారుతుంది.అటు కర్ణాటక,ఆటు ఆంధ్రా ప్రాంతాల్లో నదితీర ప్రాంతాల వాసులు ఆప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.కర్ణాటక వరద నీటితో తుంగభద్ర జలాశయం నిండుకొవడంతో కాలువలకు బోర్డు అధికారులు నీటిని సరఫరా చేయడంతో రైతులు సాగుకు సన్నద్దం అవుతున్నారు. పోలాల్లో నారుమళ్ళను వేసుకునేందుకు నిమగ్నమవుతున్నారు.గత ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా ఒకే పంటకు సాగు నీటిని అందించడం జరగింది.ఈ సారీ జలాశయంకు భారీ నీరు వచ్చి చేరడంతో ముందుగా నిండుకోవడం వల్లా కాలువలకు నీటిని విడుదల చేయడంతో రైతులు,ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## కృష్ణమ్మ ఒడిలోకి సంగమేశ్వరుడు

(మొదటి పేజీ తరువాయి)

పూజలకు దూరంగా ఉండనుంది. ఎగువ ప్రాంతాల నుంచి ప్రస్తుతం అధిక వరద శ్రీశైల జలాశయానికి వచ్చి చేరుతుంది. ఇలాగే కొనసాగితే రెండు రోజుల్లోనే ఆలయం పూర్తిగా నీటిలో మునిగి కనుమరుగవుతుంది. ఈ ఏడాది డిశెంబర్ నెలలో నీటిలో నుండి బయల్పడి 8 నెలలపాటు పూజలు జరిగాయి.

## శ్రీశైల జలాశయాన్ని తాకిన తుంగభద్ర జలాలు

(మొదటి పేజీ తరువాయి)



**855.20 అడుగులకు చేరిన డ్యామ్ నీటిమట్టం**

పెరుగుతూ 855.20 అడుగులకు చేరింది. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 31,784 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్లో 92.4860 టీఎంసీల నీటి నిల్వలు నమోదు అయ్యాయి. వారం రోజులపాటు ఇదేవిధంగా వరద ప్రవాహం కొనసాగితే శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరుకుంటుందని అధికారులు తెలిపారు.

## భారత క్రీడాకారులకు మద్దతుగా ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

టీజీ వెంకటేష్ మాట్లాడుతూ దేశ క్రీడా రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే క్రీడలు, కళలు వికసిస్తాయో అక్కడే శాంతి, సమగ్రత, సౌభ్రాతృత్వం ఉంటుందన్నారు. అనంతరం డాక్టర్ శంకర్‌శర్మ మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల క్రీడాకారులకు ఒలంపిక్స్‌లో పాల్గొనే అవకాశం కలగడం అదృష్టంగా ఉందన్నారు. పతకాల కోసం ఎదురుచూస్తున్నామని ఆయన వ్యాఖ్యనించారు. భారత ఒలంపియన్లకు మద్ధతుగా క్రీడా సంఘాలు, క్రీడాకారులు, క్రీడా శ్రేయోభిలాషులు ర్యాలీ చేయడం హర్షణీయమన్నారు. స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ స్టేట్‌బ్యాంక్ సర్కిల్, కోల్స్ కళాశాల మీదుగా కొండారెడ్డిబురుజు వరకు సాగింది. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిదులు హర్షవర్ధన్, నాగరత్నమయ్య, వంశీ, నవీన్, గుడిపల్లి సురేందర్, జాఫర్‌మున్నా, షేక్షావలి, శ్రీనివాసులు, విజయకుమార్, వేణుగోపాల్, ప్రసాద్, ఎంఎండి.బాష, పరశురాం, ప్రభాకర్, షకీల్, నాబిసాహెబ్, జాకీర్, మధు, చిన్నసుంకన్న, ప్రతాప్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**విస్తరణ అధికారిణీ, డిఎల్‌పిఓ తిమ్మక్క**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** గ్రామాలలోని ప్రజలు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విస్తరణ అధికారిణీ, డిఎల్‌పిఓ తిమ్మక్క అన్నారు. మండల పరిధిలోని మదార్‌పురం, బొమ్మిరెడ్డిపల్లె గ్రామాల పంచాయితీల నందు గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో పారిశుభ్య పనులు చేయించి, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. అనంతరం ప్రజలకు అపరిశుభ్రత గురించి, పరిసరాల పరిశుభ్రత గురించి సూచించారు. అలాగే గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళి అక్కడి ఉపాధ్యాయులకు పరిశుభ్రత గురించి పిల్లలకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా బొమ్మిరెడ్డిపల్లె గ్రామంలో ఓవర్‌హెడ్ మంచినీటి ట్యాంక్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని పరిశీలించారు.



## ఎల్లెల్సీ కెనాల్‌లో పరవళ్ళుతొక్కుతున్న నీరు

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికను సిద్దం చేసుకొంది. ఈమేరకు మరో రెండు అదనపు మోటార్లతో కూడ నీటిని నిల్వ ఉంచుకునేందుకు యోచన చేస్తున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు రాంజలలోని నీటినికూడ బయటకు పంపింగ్ చేసేశారు. మరో మూడు రోజుల గడువులో పూర్తిస్థాయి నీటిని బయటకు పంపింగ్ చేస్తామని అధికారులు తెలిపారు. మరో వారం వ్యవధిలో రాంజలను సైతం శుభ్రం చేసి నీటిని నింపేందుకు సన్నహాలు చేస్తున్నారు. అదృష్టావశాత్తు వర్షాలు భారీగా కురిస్తే కొండల్లోనుంచి వచ్చే శుద్ధి నీటినే రాంజలలో నిల్వ ఉంచేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఒకవేళ ఊహించనిస్థాయిలో వర్షాలు రాకపోతే తుంగభద్ర కెనాల్‌లో ప్రవహిస్తున్న నీటిని బసాపురం నుండి రాంజలకు మోటార్ల ద్వారా పంపింగ్‌చేసేందుకు మరో ప్రణాళికను కూడ సిద్దం చేశారు. ఏది ఏమైనా ఈ ఏడాది మొత్తం పుర ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులోభాగంగా, పలు ప్రణాళికలతో చాకచక్యంగా అధికారులు ముందుకెళ్తున్నట్లు తెలిసింది. పట్టణ ప్రజలు ఇక ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు వెల్లడించారు. రెండురోజులకొక్కసారి ప్రతి ఇంటికి తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎస్ఎస్ ట్యాంకు రాంజల వర్షం నీటిని సైతం పూర్తిస్థాయిలో నీటి పరీక్షలు నిర్వహించి ప్రజారోగ్య రీత్యా ఏటువంటి సమస్యలు రాకుండా పై స్థాయి అధికారుల సూచనలు, సలహాల మేరకు ప్రజలకు తాగునీటిని అందించేందుకు మున్సిపల్ కమీషనర్ రామచంద్రరెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ చలపతిరెడ్డిలు వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు తెలిసింది.



**మాట్లాడుతున్న ఎం.ఈ**

**మున్సిపల్ ఇంజనీర్ చలపతి వివరణ :** పట్టణ ప్రజలకు ఇక తాగునీటి సమస్య ఆందోళన అవసరం లేదని మున్సిపల్ ఇంజనీర్ చలపతిరెడ్డి తెలిపారు. ఊహించిన గడువు కంటే కెనాల్‌లో ముందుగానే నీరు రావడం శుభపరిణామమన్నారు. ఎస్ఎస్ ట్యాంకు రాంజల చెరువులను నింపుకుంటే వచ్చే ఏడాది వరకు నీటి సమస్య ఉండదన్నారు. రాంజల చెరువులో పూర్తి స్థాయిలో నీటిని ఖాళీ చేయించామన్నారు. 5నుంచి 10శాతం నీరు అక్కడక్కడ నిల్వ ఉన్న నీటిని కూడ తీసి వేస్తామన్నారు. ప్రజారోగ్య సమస్య రాకుండా నీటిని కాపర్‌సన్ ఫీల్, బ్లీచింగ్ పౌడర్‌లను కలిపి నీటిని శుద్ధి చేస్తామన్నారు. తదుపరి విచారణకై నీటిని పరీక్షకు పంపి వంద శాతం సురక్షితంగా నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. ఇక యధావిధగా ప్రజలకు నీటిని అందించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**– నగరంలో ట్రాఫిక్ రద్దీకి యాక్షన్ ప్లాన్ రూపొందించండి**
**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రహదారులపై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రహదారి భద్రతా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై 51బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందన్నారు. ఆ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలుగా గుర్తించి 52ప్రాంతాల్లో కూడా ప్రమాదాలు నివారించేలా చర్యలు చేపట్టాలన్నారు. కర్నూలు నగరంలో ట్రాఫిక్ రద్దీకి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. బళ్లారి చౌరస్తా, హాస్పిటల్, రాజ్‌విహార్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీకి గల కారణాలను కలెక్టర్ అధికారులతో చర్చించారు. స్ట్రీట్ వెండర్స్‌కు, ఆటోస్టాండ్ ఏర్పాటుకు ప్రత్యామ్నయ అవకాశాలను పరిశీలించాలన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో కొంత స్థలాన్ని గుర్తించి ఆటో స్టాండ్ ఏర్పాటు చేసే అవకాశం ఏమైనా ఉందా పరిశీలించాలన్నారు. జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ నగరంలో చాలా చోట్ల సీసీ కెమెరాల్లో విజువల్స్ సరిగా కనిపించడం లేదని, దొంగతనాలను కనిపెట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమన్నారు. రహదారులపై ప్రమాదాలకు సంబంధించిన పూర్తి వివరాలను అందిస్తాని ఎస్పీ పేర్కొన్నారు. ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీధర్ రహదారి భద్రతా సమావేశానికి సంబంధించి అజెండాలను అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ నాగరాజు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు డీఎంహెచ్‌వో భాస్కర్, ట్రాఫిక్, పంచాయతీరాజ్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షించుకుందాం..చదివించుకుందాం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో అబ్బాయిలకు ధీటుగా అమ్మాయిలు కూడా విద్యా పరంగా ఉత్తమమైన ఫలితాలను సాధిస్తున్నారని, అందుకే దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు దేశంలో నేడు బేటి బచావో....బేటీ పడావో నినాదంతో ఆడ పిల్లలను రక్షించుకుందాం....వారిని చదివించుకుందామని పిలుపునిచ్చారని సిడిపిఓ శంషాద్‌బేగం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ నందు బేటి బచావో....బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ఆడపిల్లలను చదివించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సాయిమనోహర్, డిప్యూటి తహశిల్దార్ మారుతీ, హెచ్ఎం రామాంజినేయులు, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ర్యాలీలో పాల్గొన్న సిడిపిఓ, అంగన్‌వాడి సూపర్‌వైజర్, టీచర్లు, ఉపాధ్యాయులు, అధికారులు**

# రాష్ట్రానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు అభినందనీయం


పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పార్లెమెంటు సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు అభినందనీయమని బీజేపీ మహిళా మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గొందిపల్ల మాలతి అన్రాఉ. గురువారం నగరంలోని ఎస్.నాగప్ప వీధిలో గొందిపల్ల మాలతి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు వచ్చేవి కావన్నారు. అయితే రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి నిధులు వరదలా వస్తున్నాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న పీఎం, సీఎం, డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.సుజాత, జిల్లా కార్యదర్శి ఊర్మిళ, జిల్లా కోశాధికారి శారద, మహిళలు శ్రీలక్ష్మి, గాయత్రి, ఎస్.భారతి, ఎస్‌వి.వినీత, సుభద్రమ్మ పాల్గొన్నారు.

# పండ్ల తోటల సాగుకు 119 మంది రైతులు సిద్ధం


పండ్ల మొక్కలు అందజేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం కింద మండలంలో 119మంది రైతులు 338.03 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. రైతులు పండ్ల మొక్కలు నాటేందకు అవసరమైన మొక్కలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు ఇప్పటికే రైతులకు అందించారు. దీంతో రైతులు తమ పొలాల్లో పండ్ల మొక్కలు నాటుతున్నారు. ఈ సందర్భంగా ఏపీడీ పక్కీరప్ప, ఏపీవో రామక్రిష్ణ, జూనియర్ ఇంజనీర్ ప్రదీప్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పండ్ల తోటలు సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పండ్ల తోటలు సాగు చేస్తే రైతులు ఆర్థికంగా వృద్ధి చెందుతారన్నారు. ఉపాధి హామీ పథకం కింద 100శాతం రాయితీతో పండ్ల తోటల సాగు చేసుకునేందుకు మూడేళ్లకు అవసరమయ్యే పెట్టుబడిని రైతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఏలు ఎంకప్ప, పదిరప్ప, రాజశేఖర్, రామక్రిష్ణ, రామాంజనేయులు, చంద్రశేఖర్, జయరాముడు పాల్గొన్నారు.

# కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులు పొందాలి


కౌలు గుర్తింపు కార్డులను అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పొలాలను కౌలు తీసుకొని పంటలను సాగు చేస్తున్న రైతులు కౌలు గుర్తింపు కార్డులను పొందాలని మండల వ్యవసాయాధికారి మాధురి, ఏఈవో ప్రవీణ్ అన్నారు. గురువారం కల్లూరు మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద కౌలు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన గుర్తింపు కార్డులను పొందిన కౌలు రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు అందుతాయన్నారు. వీటిని ప్రతి కౌలు రైతు పొందాలన్నారు. అనంతరం కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామాంజనేయులు, పద్మావతి, గ్రామ టీడీపీ నాయకులు ఇవి.రమణ, రైతులు పాల్గొన్నారు.

★ సూర్య ఎఫెక్ట్

# ఆగిన మార్లమడికి రోడ్డుకు మొదలైన నిర్మాణ పనులు


ఆగిన చోట నుండి రోడ్డుకు మొదలు పెట్టిన నిర్మాణ పనులు దృశ్యం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద,మార్లమడికి ప్రధాన కర్ణాటక రోడ్డు నిర్మాణం పనులు మార్గ మధ్యలో అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఆ విషయాన్ని ఇటివల సూర్య దినపత్రికలో వార్తను ప్రచురించడంతో సంబంధిత శాఖా అధికారులు స్పందించి సదురు కంట్రాక్టర్ ద్వారా ఆగిన చోట నుండి నిర్మాణ పనులను మొదలు పెట్టారు.ఆగిన చోట నుండి హొళగుంద వరకు రెండు కిలో మీటర్ బీటి రోడ్డును నిర్మిస్తే రోడ్డు నిర్మాణం పూర్తీ అవుతుంది.అయితే రోడ్డు నిర్మాణ పనులను మొదలు పెట్టడంతో వాహన చోధకులు,ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.ఏన్నో ఏళ్ళగా అధ్వాన్నంగా ఉన్న ఆ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం వచ్చిందని చెప్పుకోచ్చారు.

# చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని చేనేత సహకారసంఘాలకు తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసఘం రాష్ట్ర అద్యక్షులు బుగిడె మాదవస్వామి అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మహబూబ్ భాష ఆద్వర్యంలో గురువారం చేనేత కార్మికసంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎపి చేనేత కార్మికసఘం రాష్ట్ర అద్యక్షులు మాదవస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజు,ఎపి వ్యవసాయ కార్మికసఘం నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇప్పటి వరకు గల సహకారసంఘాల బకాయిలను ప్రభుత్వమే చెల్లించాలని,గత ప్రభుత్వం చేనేతలకు అందించిన నేతన్నహస్తం పథకాన్ని కొనసాగిస్తూ రూ,24 వేలనుండి 36 వేలకు పెంచి సొంత మగ్గంతోపాటు అద్దెమగ్గాలు గల కార్మికులకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని,చేనేత వస్త్రాలపై కేంద్రప్రభుత్వం వెంటనే జిఎస్టిని రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లేందుకు ఈ నెల 29న రాష్ట్వ్యాప్తంగా గల జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలను అందజేసేందుకు రాష్ట్ర కమిటి పిలుపునిచ్చిందన్నారు. ఈ సమావేశంలో దస్తగిరి, వెంకటప్ప, రంగడు, బాష, తోటయ్య తదితరులు పాల్గొన్నారు.




# మాజీ సర్పంచ్ మృతి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్ మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రంగస్వామి గుండెపోటుతో గురువారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం చాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలుపగా వారు కర్నూల్ లోని కామినేని హాస్పిటల్‌కు తరలించామని వైద్యులు వైద్య సేవలు అందించే లోపే ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు. 2006లో కాంగ్రెస్ పార్టీ తరపున ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ గా గెలుపొంది గ్రామానికి తన సేవలు అందించాడు. గౌరు కుటుంబానికి విధేయుడుగా ఉంటూ చివరి శ్వాస వరకు గౌరు వెంకటరెడ్డి తోనే ఉంటూ 2019, 2024 లో జరిగిన ఎన్నికల్లో టిడిపి పార్టీ పాణ్యం ఎమ్మెల్యేగా గౌరు చరితారెడ్డి గెలుపుకోసం కష్టపడి పనిచేశాడని ఆయన అకాల మరణం టిడిపి పార్టీకి తీరనిలోటని టిడిపి నాయకులు అన్నారు. కుటుంబ సభ్యులకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని మండలంలోని టిడిపి నాయకులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

# పాముకాటుకు గురై మహిళ మృతి


పాముకాటుకు గురై మృతిచెందిన లక్ష్మీదేవి

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలోని గాజులపల్లి గ్రామం వద్ద వజ్రాల వేటకోసం వచ్చిన లక్ష్మిదేవి (58) అనే మహిళ మృతి చెందినట్లు మహానంది ఎస్‌ఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు అనంతపురంకు చెందిన లక్ష్మిదేవి గాజులపల్లి సమీపంలోని సర్వనరసింహస్వామి ఆలయం వద్ద వజ్రాలను వెతుకులాడుకునేందుకు వచ్చారని బుధవారం మధ్యాహ్నం తన బ్యాగును తీసుకుంటూ ఉండగా బ్యాగు పక్కన ఉన్న పాము కాటు వేయడంతో ఆమె కోలుకోలేక గురువారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు.

# నాటుసారా సీజ్... ముద్దాయిలు అరెస్టు


నిందితునితో సెబ్ సిబ్బంది

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఎ.ఎస్.పి సెబ్ నంద్యాల వారి ఆదేశాల మేరకు బనగానపల్లె సెబ్ సి.ఐ వై. జోగేంద్ర డి.టి.ఎఫ్ సి.ఐ విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి కొలిమిగుండ్ల మండల కేంద్రము మరియు బెలుంలో తనిఖీలు చేయగా కొలిమిగుండ్ల నందు చాకలి నరసింహుడు వద్ద 20లీటర్లు, ఉలవల రామలక్ష్మయ్య వద్ద 40లీటర్లు మరియు బెలుం నందు బోయ నరసింహుడు వద్ద నుంచి 30లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని నాటు సారాను తీసివేయడంతోపాటు ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ పోతులయ్య, సిబ్బంది వెంకటరమణ, ప్రసన్న, శివన్న, పాములేటి, వెంకటనాయుడు, డిటిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు

## సీజ్ చేసిన బైక్‌లను వేలం వేసిన అధికారులు


అక్రమ మద్యాన్ని రోలర్ తో ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

**ఆలూరు, మేజర్ న్యూస్:** ఆలూరు సర్కిల్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో సెబ్ అధికారులు జరిపిన దాడుల్లో పట్టుబడ్డ అక్రమ మద్యాన్ని జిల్లా ఎన్ ఫోర్స్ మెంట్ సూపరిండెంట్ రవి కుమార్ ఆదేశాలతో దాదాపు 125 కేసులలో పట్టుబడ్డ 3145 లీటర్ అక్రమ మద్యాన్ని సిఐ సోమశేఖర్,పోలీసు సిబ్బంది సమక్షంలో ధ్వంసం చేశారు.మొత్తం1,02400 రూపాయల విలువ మద్యంకు జిఎస్టీ 27,450 కలిపి 1,52500 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు సెబ్ అధికారులు తెలిపారు. అలాగే వివిధ కేసులో పట్టుబడ్డ బైక్ లను వేలం వేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 27న వాహనాల వేలం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 27వతేదీన వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు వేలం పాట ప్రారంభమవుతుందన్నారు. రూ. 5వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు.


మాట్లాడుతున్న ఫిరోజ్

బలిజ కాపు సేవా సమితి

# ఆత్మీయ అభినందన సభ

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అశోక ఫంక్షన్ హాలులో గురువారం కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్, బలిజ కాపు సేవా సమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట్ నరేష్ ఆధ్వర్యంలో 500మంది యువతతో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ గె లిచిన తరువాత అతి పెద్ద సంఖ్యలో యువకులతో ఆత్మీయ అభినందన సభ నిర్వహించడం, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, రామచంద్రారావును సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో


హాజరైన బలిజ కాపు సేవా సమితి సభ్యులు

వెంకట నరేష్ కష్టపడి యువతతో, బలిజ సామాజిక వర్గంతో టీడీపీ పార్టీ గెలుపుకు కృషి చేశారని రాబోయే రోజులలో నరేష్‌కు తగిన గుర్తింపు టీడీపీ పార్టీ ద్వారా లభిస్తుందన్నారు. రామచంద్రరావు మాట్లాడుతూ యువత ముందుకు వచ్చి రాజకీయంగా అవకాశాఅలను అందిపుచ్చుకుంటూ ప్రజలకు సేవ చేసేలా ముందుకు సాగాలన్నారు. రాయలసీమ రీజియన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు దండె దస్తగిరి మాట్లాడుతూ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఆయన తనయుడు ఫిరోజ్ నంద్యాలను అభివృద్ధి పథంలో నడిపిస్తారని కాలువలు, రోడ్లు, యువతకు ఉపాధి దొరికేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు. ఈకార్యక్రమంలో దండె దస్తగిరి, చింటూ, మల్లికార్జున, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థిని తలారి నిఖిత

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా

## రావి ఆకుపై చిత్రం

**ఆదోని, మేజర్‌న్యూస్ :** జూలై 26న కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా ఆదోని మండలం అలసంద గుత్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని తలారి నిఖిత రావి ఆకుపై దేశ సైనికులు, మన త్రివర్ణ పతాకాన్ని అద్భుతంగా కత్తిరించి చిత్రాన్ని తయారు చేసింది. కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన మన దేశ సైనికులను స్మరించుకునేందుకు ఈ చిత్రాన్ని చేసినట్టు నిఖిత తెలిపింది. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కీర ప్రత్యేక శిక్ష ణతో చిత్రాన్ని చేసినట్టు పేర్కొంది. చిత్రాన్ని చూసి ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.


తలారి నిఖిత ఆకుపై కత్తిరించిన చిత్రం

## డీఐజీని కలిసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి


పూలమొక్క అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి గురువారం రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమలరావును విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర డీజీపీకి పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఉన్నారు.

## ప్రారంభమైన ఇంటర్నేషనల్ వర్క్‌షాప్

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని అశోకా కళాశాలలలో ఇన్-సిలికోనానో మెటీరియల్ మోడలింగ్‌పై ఇంటర్నేషన్ వర్క్‌షాప్ ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్ 29వతేదీ వరకు నిర్వహించనున్నారు. అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన హ్యుమానిటీస్ అండ్ సైన్స్ డిపార్ట్‌మెంట్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ సంయుక్త ఆధ్వర్యంలో డీఎఫ్‌టీ టూల్స్ ఉపయోగించి ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. వర్చువల్‌గా అబుదాబీ యూనివర్సిటీ ప్రొఫెసర్ మారేక్‌సిరీకా, తన్వీర్ హసేన్, జగదీష్‌కుమార్, మురళి విద్యార్థులకు అవగాహన కల్పించున్నారు. ఈ కార్యక్రమంలో అశోకా కళాశాల సీఈవో హరీష్‌క్రిష్ణ, ప్రిన్సిపాల్ నవీన్, షరీఫ్, ప్రేమ్‌పంకజ్, వివిధ విభాగాల అధిపతులు, టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

## శాసనసభ స్పీకర్‌ను కలిసిన వెంకటపతి


శాసనసభ స్పీకర్‌తో వెంకటపతి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును గురువారం టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, చెన్నంపల్లి సర్పంచ్ వెంకటపతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుగ్గలి మండలంలోని గిరిజనుల సమస్యలను శాసన సభ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన తాండల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇందుకు శాసనసభ స్పీకర్ సానుకూలంగా స్పందించారని వెంకటపతి తెలిపారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

బీజేపి డిమాండ్

**డోన్, మేజర్‌న్యూస్:** అవినీతి, అక్రమాలకు అడ్డువస్తున్నారనే ఉద్దేశ్యంతో కొద్దిమంది ఉద్యోగులపై జులుం ప్రదర్శిస్తున్న అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వాణిని వెంటనే జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేయాలని బీజేపి డోన్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ వడ్డె మహరాజ్ అన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రికి బీజేపి నాయకులు చేరుకొని ప్రిన్సిపాల్ వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యయత్నం చేసుకొని, చికిత్స పొందుతున్న సెక్యూరిటీ సూపర్‌వైజర్ సుమిత్రను పరామర్శించారు. ఈ సందర్భంగా వడ్డె మహరాజ్ మాట్లాడుతూ అడ్మిషన్‌లలో, స్టోర్ సామాన్లలో గతంలోనే పలుమార్లు అవినీతి ఆరోపణలు వచ్చిన ఉన్నతాధికారుల అండదండలతో కింది స్థాయి ఉద్యోగులపై జులుం ప్రదర్శిస్తూ ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న ప్రిన్సిపాల్‌ను వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి ఎస్సి మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు భరణీరమేష్, , ఓబిసి మోర్చా జిల్లా


సుమిత్రను పరామర్శించిన బీజేపి నాయకులు

కార్యదర్శి కె.నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి అశోక్, బీజేవైఎం ఉపాధ్యక్షులు విజేయుడు, బీజేపి నాయకులు యు.మధుసూదన్‌బాబు, ఆవుకు వెంకటేశ్వర్లు, టైలర్ నాగరాజు, పూల వెంకటేశ్వర్లు, వెంకటేష్, విశ్వనాధఆచారి, శివ, ఏ.రామకృష్ణుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ


ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారిణి స్వాతి

– అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని దుర్గాభవాని ఎరువుల దుకాణంతో పాటు పర్వపల్లె గ్రామంలోని ప్రశాంతి ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయధికారిణి స్వాతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాలలో పురుగుల మందుల పట్టిక ధరలను ప్రదర్శించాలని ఖరీఫ్‌లో రైతులకు నాణ్యమైన ఎరువులను అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి రైతుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకొని లైసెన్సును రద్దు చేస్తామని తెలిపారు. ఫెర్టిలైజర్ యాక్ట్ ప్రకారం అనుమతులు ఉన్న ఫెర్టిలైజర్స్‌ను మాత్రమే అమ్మాలని సూచించారు. అనంతరం ఎరువుల దుకాణంలోని రికార్డులను పరిశీలించారు.

## 50 లక్షల మొక్కలు నాటడమే ఎల్ఐసి సంస్థ లక్ష్యం

–ఎల్ఐసి ఆధ్వర్యంలో మొక్కే జీవితం కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో మొక్కే జీవితం కార్యక్రమం ద్వారా 50 లక్షల మొక్కలను నాటడమే ఎల్ఐసి సంస్థ లక్ష్యమని ఎల్ఐసి ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ పాండురంగనాయక్, అడ్మిన్ ఆఫీసర్ ఉమాశంకర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మధుసుధన్ శెట్టిలు అన్నారు. గురువారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో మొక్కే జీవితం కార్యక్రమాన్ని నిర్వహించి కార్యలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మానవుల విచక్షణా రహితం వల్ల వృక్షజాతి నశించిపోతుందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పర్యావరణ సమతులత్య కూడా ఉండాలన్నారు. మానవాళికి ప్రాణవాయువును అందించే వృక్షజాతి నానాటికి తగ్గిపోతుందని, పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని అన్నారు. ఎల్ఐసి పాలసీల ద్వారా మానవుల జీవితాలకు, కుటుంబాలకు భరోసా నివ్వడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని అన్నారు. 2024-25వ సంవత్సరానికి ఎల్ఐసి సంస్థ ఆధ్వర్యంలో 50 లక్షల మొక్కలు నాటాలనే నిర్ణయాన్ని


ఎల్ఐసి కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

తీసుకొని మొక్కే జీవితం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడాన్ని ప్రారంభించిందని అన్నారు. పాలసీలను అందిస్తు సేవలందించడంలో ఎల్ఐసి సంస్థ అంటే ప్రతి ఒక్కరికి నమ్మకమని, ఆనమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ కార్యక్రమానికి సంస్థలోని ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఐసియు సభ్యులు, క్లబ్ సెక్రేటరి, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు,ఎల్ఐఎఫ్ఐఅ సభ్యులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఇటి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా కర్ణాటకకు ఎరువులు తరలింపు

- మాధవరం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు కరువు
- ఎరువుల కొరతను సృష్టిస్తున్న వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం వద్ద ఉన్న చెక్ పోస్టును వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపట్టకపోవడంతో అక్రమంగా కర్ణాటకకు ఎరువులు తరలుతున్నాయి. ఒక రాష్ట్రం ఎరువులు మరో రాష్ట్రానికి తరలించకూడదన్న నిబంధనలు ఉన్నప్పటికీ ఫర్టిలైజర్ వ్యాపారులు పట్టించుకోకుండా అక్రమంగా తరలిస్తున్నారు. రేయినక, పగలనకా కష్టపడి పనిచేసే రైతుకు కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించి దొరికిన కాటికి దోచుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేయాలి, ఇలా కాకుండా అక్రమంగా తరలిస్తున్న ఎరువులను తనిఖీలు చేయకుండా ఎరువుల దుకాణ దారులతో కుమ్మక్కై తనిఖీలు చేపట్టడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక బస్తాపై రూ.50లు ధర పెంచి విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాధవరం



ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఎరువులు

ఎరువుల దుకాణాల నుంచి కర్ణాటకకు తరులుతున్నా, పట్టించుకొనే నాథుడే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తా యూరియా రూ.260లు విక్రయించాల్సి ఉండగా, రూ.320ల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇంత వ్యవహారం జరుగుతున్నా, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. సంబంధిత అధికారులు కర్ణాటకకు తరులుతున్న అక్రమ రవాణాను అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పశువులలో గర్భకోశ వ్యాధులపై అవగాహన



రైతుకు ఉచితంగా పశువుల మందులు అందజేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది.

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని సోమయాజులపల్లె గ్రామంలో పశువులలో వచ్చే గర్భ కోశ వ్యాధులపై రైతులకు, ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రీయ గోకుల మిషన్ ద్వారా ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించినట్లు పశువైద్యాధికారులు డాక్టర్ అనుష, డాక్టర్ గౌసియా బేగం, డాక్టర్ సుధాకర్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులలో గర్భకోశ వ్యాధి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. గొడ్డుమోయ పశువులకు ఎదకురాని పశువులకు పరీక్షలు నిర్వహించి వాటి నివారణకు ఉచితంగా మందులు అందజేశామని తెలిపారు. పశుపోషణలో మేలైన పద్ధతుల ద్వారా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ మహబూబ్ బాషా, ఏ.హెచ్.ఏలు సమీరా, లక్ష్మిప్రసన్న, ఉమామహేశ్వరి, వెటర్నరీ అసిస్టెంట్ శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామానికి బస్సును నడపాలని

# ఆదోని డిపో మేనేజర్‌కు వినతి

★ విద్యార్థుల కాలినడకన కష్టాలను తీర్చండి



ఆదోని డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం పెద్దహ్యాట గ్రామానికి బస్సు సర్వీను చేయాలని ఆదోని డిపో మేనేజర్ మహమ్మద్ రఫీని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురవారం వినతిపత్రం ఇచ్చారు. గ్రామానికి చెందిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హొళగుందకు ప్రతి నిత్యాం వెళ్ళి వస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ,దస్తగిరి తెలిపారు.విద్యార్థుల నడక కష్టాలను తీర్చాలని కోరారు. గ్రామానికి



గ్రామం నుండి కాలినడకన ద్వారా హొళగుందకు వెళ్తున్న విద్యార్థులు

సుళవాయి మార్గం,ఎల్లార్తి మార్గం నుండి బస్సు వచ్చి వెళ్ళడానికి అవకాశం ఉందని మేనేజర్‌కు వివరించగా సానుకూలంగా స్పందించిన మేనేజర్ త్వరలో బస్సు సర్వీసును చేస్తామని చెప్పారన్నారు. గ్రామానికి బస్సు సర్వీసును చేస్తే విద్యార్థులతో పాటు ప్రయాణికులకు కూడా సౌకర్యం కలుగుతుందన్నారు. ఈ కార్యాక్రమంలో మండల నాయకులు సతీష్‌కుమార్, మల్లి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయం కోసం ప్రభుత్వ భవనాల పరిశీలన

## తహాశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో కొత్త భవనం కోసం అన్వేషణ

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు మండల తహాశీల్దార్ కార్యాలయం పూర్తిగా దెబ్బతినడంతో నూతన భవనం కోసం జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆదేశాలతో ప్రభుత్వ భవనాలను జడ్పి సీఈఓ నాసరరెడ్డి,ఆర్డీఓ రామలక్ష్మిలు పట్టణంలో పలు నిరూపయోగ భవనాలను పరిశీలించారు.అందులో భాగంగా పాత ఎంపిడిఓ కార్యాలయం,స్త్రీ శక్తి భవనం,నూతన సచివాలయ కేంద్రాలను పరిశీలించారు. అయితే కార్యాలయం కు అనువుగా పాత ఎంపిడిఓ కార్యాలయం వైపు జడ్పి సీఈఓ,ఆర్డీఓ మొగ్గు చూపినట్లు తెలిపారు.ఎంపిడిఓ, తహాశీల్దార్ కార్యాలయాలు పక్కన ఉండడం ప్రజలకు అందుబాటులో ఉండి పాలన సులభతరం అవుతుందని అధికారులు అభిప్రాయ పడ్డారు. అలాగే పక్కన వ్యవసాయ కార్యాలయం ఉండడం ప్రజలకు అన్ని



ఎంపిడిఓ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ రామలక్ష్మి

సేవలు అందుబాటులో ఉంచవచ్చని కింది స్థాయి,జిల్లా స్థాయి అధికారులు అభిప్రాయ పడుతున్నారు.కార్యక్రమంలో తహాశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ నరేంద్ర కుమార్,ఏపిఓ, డిటి లు రజనీకాంత్ రెడ్డి,గుండాల్ నాయక్,ఆర్.ఐ. బసవన్న గౌడ్, కార్యదర్శి లు వెంకటనాయుడు,విజయ్ లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- కోసిగిలో డిఎల్‌పిఓ పర్యటన

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో వర్షాకాల సీజన్ ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని ఆదోని డిఎల్‌పిఓ నూర్‌జహాన్ అన్నారు. గురువారం కోసిగిలో ఆమె పర్యటించారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీటిని వేడిచేసుకొని త్రాగాలని ప్రజలకు సూచించారు. అలాగే స్పందనలో



కోసిగిలో పర్యటించిన డిఎల్‌పిఓ

ఫిర్యాదుచేసిన డ్రైనేజి సమస్యపై విచారణ చేపట్టారు. రికార్డులను పరిశీలించి బకాయిలను సకాలంలో చెల్లించాలని ప్రజలకు కోరడం జరిగింది. అలాగే తాగునీటి సమస్య తలెత్తకుండా పారుశుద్ధ్యపనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి, మండగిరి పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, మాణిక్యరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ వాహనాలపై చర్యలు : జిల్లా ఎస్పీ



సీజ్ చేసిన మోటార్ సైకిళ్ళతో సీఐ ఇస్మాయిల్

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నెంబర్ ప్లేట్ వాహనాలపై చర్యలు తప్పవని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలపై గత రెండు రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో చేపట్టిన స్పెషల్ డ్రైవర్‌లో నెంబర్ ప్లేట్‌లేని 50మోటార్ సైకిళ్ళను సీజ్ చేసి మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమానా విధించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని, అలాగే హెల్మెట్, సీట్ బెల్ట్ కలిగి ఉండాలన్నారు. ప్రయాణీకులు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఉండాలన్నారు.

## కొలిమిగుండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో

# బోరు వేయించిన మంత్రి బి.సి

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నీటి కొరత ఉండటం వలన కాలేజి యాజమాన్యం , విద్యార్థుల కోరిక మేరకు ఐ.వి పక్కీరారెడ్డి రాష్ట్ర రోడ్డు రవాణా మరియు మౌళిక వసతులు



పూజలు చేస్తున్న ఐ.వి పక్కీరారెడ్డి

మంత్రి వర్యులు బి.సి జనార్ధన్ రెడ్డితో మాట్లాడి బోరు వేయించడం జరిగింది. కళాశాల ఆవరణలో బోరు వేయించి మోటార్ బిగించి నీటి కొరతను తీర్చడం చాలా సంతోశించదగ్గ విషయం అన్నారు. బి.సి జనార్ధన్ రెడ్డి సహకారంతో తెలుగుదేశం పార్టీకి ముఖ్యంగా కొలిమిగుండ్ల, అవుకు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఒక ఉక్కు కవచంలా నేనున్నాను అని ఐ.వి పక్కీరారెడ్డి భరోసా ఇస్తూ కొలిమిగుండ్ల మండలంలో దాదాపుగా ప్రతి గ్రామంలో నాయకులను ఏకం చేస్తూ ఎటువంటి అంతర్గత కలహాలకు తావు లేకుండా చేసి మండలాన్ని తెలుగుదేశం పార్టీకి ఒక కంచుకోటగా తీర్చిదిద్దడంలో ఐ.వి పక్కీరారెడ్డి కీలక పాత్ర పోషించారు.

# నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌ను కలిసిన రామ్‌కో అధికారులు



నంద్యాల జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న రామ్‌కో సిమెంట్ అధికారులు

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్:** కొలిమిగుండ్ల మండలం రామ్‌కో సిమెంట్ పరిశ్రమ అధికారులు గురువారం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరన్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. రామ్‌కో సిమెంట్ ప్లాంట్ చుట్టు ప్రక్కల గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను మరియ చేపట్టబోయే అంశాలపై కూడా వారు చర్చించారు. అలాగే సి.ఎస్.ఆర్ నిధులతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి పథంలో తీసుకెళతామని వారు తెలిపారు.

# ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల కొరత లేకుండా చూడాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శివసంతోష్‌రెడ్డి ఏజన్సీస్ ఎరువులు పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్‌లు తనిఖీ చేశారు. తనిఖీలో దుకాణం పురుగుమందుల స్టాక్ నిల్వలు, స్టాక్ బుక్ రిజిష్టర్, బిల్‌బుక్స్, ఇతర ధృవపత్రాలు తనిఖీ చేశారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ హోల్‌సేల్, రిటైల్ ఎరువు దుకాణం యజమానులు ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల కొరత లేకుండా ఎరువులు నిల్వ చేసుకోవాలని, హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ డీలర్లకు, రైతులకు ఎరువుల కొరత రాకుండా సక్రమంగా సరఫరా చేయాలని, స్టాక్ రిజిష్టర్లు గోడౌన్ ప్రకారం, గ్రేడ్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఎంఆర్‌పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయించరాదని రైతులకు కావాల్సిన ఎరువులు మాత్రమే విక్రయించాలని వాటికి ఇతర ఎరువులు అంటించరాదని హెచ్చరించారు. ఈ తనిఖీలో వ్యవసాయాధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



**ఐరోపా ఖండం**

- ఖండాలలో రెండవ చిన్న ఖండం
- ఎడారులు లేని ఖండం
- ఈ ఖండంలో ఉండే పెద్ద దేశం - రష్యా
- పొడవైన నది - వోల్గా
- ముఖ్యమైన పర్వతాలు - ఆల్ఫ్స్ (నవీన ముడుత పర్వతాలు) (న్యూ ఫోల్డెడ్ మౌంటైన్స్)
- ఈ ఖండంలో ఉండే ఎత్తైన శిఖరం - ఎల్‌బ్రస్

**సరిహద్దులు :**

ఉత్తరాన - ఆర్కిటిక్ మహాసముద్రం
దక్షిణాన - మధ్యధరా సముద్రం, కాకసస్ పర్వతాలు
తూర్పు - యూరల్ పర్వతాలు, ఆసియా ఖండం
పశ్చిమం - అట్లాంటిక్ మహాసముద్రం

- ఆసియా, ఐరోపా ఖండాలను వేరుచేసే పర్వతాలు : యూరల్ పర్వతాలు.
- నల్లసముద్రం, కాస్పియన్ సముద్రాల మధ్య విస్తరించిన పర్వతాలు - కాకసస్ పర్వతాలు.
- ఈ ఖండంలో ఉండే ఎత్తైన పర్వతాలు - కాకసస్ పర్వతాలు
- కాకసస్ పర్వతాలలో ఉండే ఎత్తైన శిఖరం - ఎల్‌బ్రస్ (5642మీ.) రష్యా.
- ఈ ఖండంలో ఉండే ముఖ్యమైన పర్వతాలు - ఆల్ఫ్స్ ఆల్ఫ్స్ పర్వతాలు ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్విట్జర్లాండ్, మొనాకో, ఆస్ట్రియా వంటి దేశాలలో విస్తరించి ఉన్నాయి.
- ఆల్ఫ్స్ పర్వతాలలో ఉండే ఎత్తైన శిఖరం - బ్లాంక్ (4,807మీ.) ఫ్రాన్స్
- స్పెయిన్, ఫ్రాన్స్ దేశాలలో సరిహద్దుల్లో విస్తరించిన పర్వతాలు - పైరినీస్ పర్వతాలు.
- ఇంగ్లాండ్ దేశంలో విస్తరించిన పర్వతాలు - పెన్నియన్ పర్వతాలు
- హంగేరి దేశానికి తూర్పు వైపున ఉండే పర్వతాలు - కార్పాతియన్ పర్వతాలు
- హంగేరి దేశానికి దక్షిణంమున ఉన్న పర్వతాలు - డినారిక్ ఆల్ఫ్స్
- నార్వే, స్వీడన్ దేశాల సరిహద్దుల్లో విస్తరించిన పర్వతాలు - స్కాండినేవియన్
- ఇటలీ దేశంలో విస్తరించిన పర్వతాలు - ఆపనీస్ పర్వతాలు

**నదులు :**

1. **వోల్గానది:** ఈ ఖండంలో ప్రవహించే నదులలో పొడవైనది.
- ఈ నది ఆర్కిటిక్ పర్వతశ్రేణులలో జన్మించి, రష్యా దేశం గుండా ప్రవహిస్తూ కాస్పియన్ సముద్రంలో కలుస్తుంది.
- ఈ నది నౌకా వ్యాపారానికి అనుకూలంగా లేదు.

2. **డాన్యూబ్ నది :** ఈ ఖండంలో ప్రవహించే రెండవ పొడవైన నది.
- ఈ నది ఆల్ప్స్ పర్వతాలలో జన్మించి నల్ల సముద్రంలో కలుస్తుంది.
- ఈ నదిని అంతర్జాతీయ నదిగా పిలుస్తారు.
- ప్రవహించే దేశాలు 7. (అజహరుబసెస్లో) ఆస్ట్రియా, జర్మనీ, హంగేరీ, రుమేనియా, బల్గేరియా, సెర్బియా, స్లొవేకియా
- హంగేరీ రాజధాని బుడాపెస్టు, నగరం - డాన్యూబ్ నది తీరంలో ఉంది.

3. **డాన్ నది** - మధ్య ఐరోపాలో జన్మించి అజో సముద్రం (లేదా నల్లసముద్రం) లో కలుస్తుంది.
4. **రైన్ నది** - ఆల్ఫ్స్ పర్వతాలలో జన్మించి ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్ దేశాల గుండా ప్రవహిస్తూ ఉత్తర సముద్రంలో కలుస్తుంది.
5. **వోడర్, వీనా, విస్టులా** - నదులు బాల్టిక్ సముద్రంలో కలుస్తున్నాయి.
6. **పోనది** - ఆల్ఫ్స్ పర్వతాలలో జన్మించి ఇటలీ దేశం గుండా ప్రవహిస్తూ అడ్రియాటిక్ సముద్రంలో కలుస్తుంది.
7. **సెయిన్‌నది** - ఫ్రాన్స్ దేశంలో జన్మించి ఇంగ్లీష్ చానల్ కలుస్తుంది.
- సెయిన్ నదీ తీరంలో ఉండే నగరం - పారిస్ (2024 ఒలంపిక్స్)

10. **ఎల్బ్ నది** - జర్మనీ దేశంలో జన్మించి, అదే దేశం గుండా ప్రవహిస్తూ ఉత్తర సముద్రంలో కలుస్తుంది.
11. **నైపర్ నది** - మధ్య ఐరోపాలో జన్మించి, నల్లసముద్రంలో కలుస్తుంది.
12. **లోయర్ నది** - బిస్కే అఖాతంలో కలుస్తుంది. (ఫ్రాన్స్ దేశంలో జన్మిస్తుంది).

- **దీవులు :**
ఐర్లాండ్, ఐస్‌లాండ్, ఇంగ్లాండ్, సిసిలీ
- **ద్వీపకల్పాలు (పెనిన్సులా లాండ్స్) :**
నార్వే, స్వీడన్, డెన్మార్క్ పోర్చుగల్, స్పెయిన్, ఇటలీ, గ్రీసు.
- **నల్లసముద్రం చుట్టూ విస్తరించి ఉండే దేశాలు :**
టర్కి, రష్యా, ఉక్రెయిన్, మాల్డీవా, రుమేనియా, బల్గేరియా
- **అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశాలు -**
నార్వే, స్వీడన్
- **శీతోష్ణస్థితి :** ఈ ఖండంలో 3 రకాల శీతోష్ణస్థితులు కలవు.




## ఐరోపా ఖండం

1. **ఖండాంతర్గత (కాంటినెంటల్) సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి :** సముద్ర తీర ప్రాంతం నుండి దూరంగా ఉండే భూభాగాలను 'ఖండాంతర్గత ప్రాంతాలు'గా పిలుస్తారు. ఇటువంటి ప్రాంతాలలో వేసవికాలంలో వేడి అధికంగా శీతాకాలం చలి ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి ప్రాంతాలలో ఉష్ణోగ్రతలలో అత్యధిక మార్పులు ఉంటాయి.
- సముద్రతీర ప్రాంతానికి సమీపంలో ఉన్నటువంటి ప్రాంతాలలో ఉండే శీతోష్ణస్థితిని సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితిగా పిలుస్తారు.
- ఇటువంటి ప్రాంతాలలో ఉష్ణోగ్రతలలో పెద్దగా మార్పులు ఉండవు.

2. **పశ్చిమపవనాలు (వెస్టర్న్‌విండ్స్):** ఇవి ప్రపంచ పవనాలలో భాగంగా సంవత్సరం పొడువునా వీస్తాయి. ఇవి నైఋతి నుండి ఈశాన్యం వైపుగా వీస్తాయి. ఇవి వెచ్చని పవనాలు.(తేమశాతం ఎక్కువగా ఉంటుంది). ఈ పవనాల వలన ఐరోపా ఖండము పశ్చిమ తీర ప్రాంతాలు, ఉత్తర తీర ప్రాంతాలలో సంవత్సరం పొడవునా విస్తారంగా వర్షాలు కురుస్తాయి.
- వేగంగా ప్రవహించే ప్రవాహాలను స్ట్రీమ్స్ అంటారు.
- నిదానంగా ప్రవహించే ప్రవాహాలను డ్రిఫ్ట్ గా పిలుస్తారు.
- ఉత్తర అమెరికా తూర్పుతీరం వెంట ప్రవహించే ఉష్ణ ప్రవాహాలను గల్ఫ్ స్ట్రీమ్ ప్రవాహాలుగా పిలుస్తారు.

ఐరోపా పశ్చిమతీరం వెంట ప్రవహించే ఉష్ణప్రవాహాలను ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్ ప్రవాహాలు అని పిలుస్తారు.
- ప్రపంచంలో అత్యధికంగా చేపలు లభించే ప్రాంతం - డ్రాగర్ బ్యాంక్ (ఉత్తర సముద్రం)
- **డాగర్ బ్యాంక్ వలన ప్రయోజనం పొందే దేశాలు -** నార్వే, స్వీడన్,ఇంగ్లాండ్, డెన్మార్క్

3. **మధ్యదరా శీతోష్ణస్థితి :**
మధ్యదరా దేశాలు పోర్చుగల్, స్పెయిన్, ఫ్రాన్స్, ఇటలీ. ఈ దేశాల్లో ఉండే శీతోష్ణస్థితిని మధ్యదరా శీతోష్ణస్థితిగా పిలుస్తారు.
ఇటువంటి దేశాలలో వేసవికాలం వేడిగా, శీతాకాలం వర్షాలు కురుస్తాయి.
- కాలాలు : ఈ ఖండంలో 4 కాలాలు కలవు.

1. **చలికాలం : నవంబర్ - ఫిబ్రవరి**
ఈ కాలంలో సూర్యోదయం 9 (లేదా) 10 గంటలకు అయి సాయంత్రం గం.4-00లకు సూర్యాస్తమయం అవుతుంది.
- ఈ కాలంలో ఖండంలోని నేల మొత్తం మంచుతో కప్పబడి ఉంటుంది.
- ఈ ప్రాంతంలో నివసించే పక్షులు, జంతువులు వేరే ప్రాంతాలకు వలస వెళ్తాయి.
- చెట్లు ఆకులను రాలుస్తాయి.
- ఎటువంటి వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహింపబడవు.

2. **వసంతకాం : మార్చి - మే**
- ఈ కాలంలో సూర్యోదయ సమయం పెరుగుతుంది. ఈ కాలంలో మంచు కరిగి చిన్నచిన్న కాలువల ద్వారా నదులకు చేరుతుంది.
- ఈ ప్రాంతంలో చెట్లు చిగురించి రంగురంగుల పూలతో పూస్తాయి.
- ఈకాలంలో వ్యవసాయ కార్యక్రమాలను ప్రారంభిస్తారు.

3. **వేసవికాలం : జూన్ - ఆగష్టు**
- సూర్యోదయం గం.4-00లకు అయ్యి, రాత్రి గం.8-00లకు సూర్యాస్తమయం అవుతుంది.
- ఈ కాలంలో అత్యధిక వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహింపబడతాయి.

4. **శీతాకాలం : సెప్టెంబరు - అక్టోబరు**
- ఈ కాలంలో క్రమంగా సూర్యోదయ సమయం తగ్గిపోతుంది.
- ఈ కాలంలో పండించిన పంటలను, పశువుల దాణాను నిల్వ చేస్తారు.
- జామ్, పళ్ళరసాలు, ద్రాక్షసారా, మాంసం వంటి వాటిని వివిధ పద్ధతులలో నిలువచేస్తారు.
- వ్యవసాయం : ఈ ఖండంలో పండించే ప్రధాన పంట : గోధుమ
- పండించే పంటలు : బార్లీ, రై, ఓట్స్, బీట్ దుంపలు, బంగాళదుంపలు.
- ఈ ఖండంలో పంచదారను బీట్ దుంపలనుండి తయారుచేస్తున్నారు.
- పంచదారను తయారుచేసే దేశాలు జర్మనీ, రష్యా, ఉక్రెయిన్
- పండ్లతోటలకు ప్రసిద్ధి చెందిన దేశాలు : మధ్యదరా దేశాలు.
- ద్రాక్ష సారాయికి ప్రసిద్ధి చెందిన దేశాలు : ఫ్రాన్స్
- ఈ ఖండంలో 6-7 నెలలు మాత్రమే వ్యవసాయానికి అనుకూలం.
- ఈఖండంలో వ్యవసాయ భూభాగం తక్కువగా ఉంది.
- నార్వే - 3%, ఇంగ్లాండ్ -30%, జర్మనీ - 40%
- ఐరోపా దేశస్థులు ఇండియా రావాలంటే సముద్ర మార్గం గుండా ప్రయాణిస్తూ అట్లాంటిక్ మహాసముద్రంలోని సెయింట్ మదీనా ఆజోర్స్ దీవులలో విశ్రాంతి తీసుకునేవారు.
- **ఫోల్డర్ వ్యవసాయం (లేదా) డైక్ :** సముద్ర తీర ప్రాంతానికి కొద్ది దూరాన ఆనకట్టలు నిర్మించి, సముద్రపు జలాలను వెనుకకి మరలించి ఆ ప్రాంతంలో వ్యవసాయం చేస్తారు. ఉదాః - హాలెండ్‌లో ఎక్కువగా ఉంది.
- ఐరోపా ఖండంలో మిశ్రమ వ్యవసాయం అమలులో ఉంది. (వ్యవసాయం, పశుపోషణ)

**నమూనా ప్రశ్నలు**

1. **యూరప్ ఖండం యొక్క సరిహద్దులను దృష్టిలో ఉంచుకొని క్రింది వాటిలో సరిగ్గా జతచేసిన దాన్ని గుర్తించుము.**

| | |
|---|---|
| 1. ఉత్తరం | ఎ. అట్లాంటిక్ మహాసముద్రం |
| 2. దక్షిణం | బి. ఆర్కిటిక్ మహాసముద్రం |
| 3. తూర్పు | సి. మధ్యదరా సముద్రం |
| 4. పడమర | డి. యూరప్ పర్వతాలు |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి (2)

2. **క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) : యూరప్, ఆఫ్రికా ఖండాలకు సరిహద్దుగా ఉన్న జలభాగం మధ్యదరా సముద్రం.
కారణం (ఆర్) : మధ్యదరా సముద్రం అని పిలవడానికి గల కారణం ప్రపంచ మధ్య భాగంలో ఈ మహా సముద్రం ఉందని భావించడం.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది. (1)

3. **ఉత్తర, తూర్పు ఐరోపాలలో సంవత్సరంలో ఒకే పంటను తీయటానికి గల కారణంను గుర్తించండి.**
ఎ. ఈ ప్రాంతాలు 6 నెలల పాటు మంచుచే కప్పబడి ఉంటాయి.
బి. వసంత ఋతువులో మంచు కరగటం వల్ల సాగు పంట పరిపక్వత రావడానికి సరిపడే సమయం ఉండదు.
సి. వేసవికాలంలో పంట పరిపక్వత చెంది ఆకురాల్చే కాలంలో కోతకు సిద్ధంగా ఉంటుంది. కాబట్టి సంవత్సరానికిఒకే పంటను తీస్తారు.
1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ మరియు సి (3)



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

## ఉద్యాన పంటల సాగు పై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న ఏపిఓ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని కదిరిపురం తండా గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన వన పంటల సాగుపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో నిర్మల మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 350 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగుకు గాను 146 ఎకరాలలో సాగుకు రైతులను గుర్తించామన్నారు. ఐదు ఎకరాల లోపు సన్న చిన్న కారు రైతులకు 16 రకాల పండ్ల తోటల సాగుకు అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 100% సబ్సిడీతో రైతులు ఉద్యాన పంటలను సాగు చేసుకోవచ్చని వివరించారు. ఆసక్తిగల రైతులు తమ ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకం, జాబ్ కార్డు తో ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేస్తున్న జనసేన నాయకులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం చాగలమర్రి పట్టణంలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన నాయకులు సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసేన సభ్యత్వ నమోదు పొందిన వారికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర బడ్జెట్ లో అమరావతి రాజధాని అభివృద్ధి కి రూ .15 వేల కోట్ల రూపాయలు ప్రత్యేక ఆర్థికసాయంప్రకటించిన ప్రధానిమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అబ్దుల్లా,ముల్లా షబ్బీర్,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న యువకులు దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని దర్గా పిఠాధిపతి సయ్యద్ సర్ఫరాజ్ బాబా, నిర్వాహకులు సయ్యద్ నూర్ బాబా సాహెబ్, ఖాదర్ బాబా సాహెబ్‌లు పేర్కొన్నారు. మండలం పరిధిలోని సిరాలదొడ్డి గ్రామ సమీపంలో వెలసిన సయ్యద్ బాబా ఫరీద్ స్వామి 60వ జయంతి సందర్భంగా మంగళవారం దర్గా ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా రక్తదానం ఉన్నత మైనదని అభిప్రాయపడ్డారు. రక్తదాతలు ఆపదలో ఉన్న బాధితులకు ప్రాణదాతలతో సమానమని పేర్కొన్నారు. బాబు ఫరీద్ ఆస్థానం నుండి ప్రతి ఏడాది పలుసేవ కార్యక్రమాలు చేస్తూ వస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు తమ వంతుగా సహాయ సహకారాలు కూడా అందిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. ఇలాంటి సేవలు బాబా ఫరీద్ స్వామి ఆశీర్వాదంతో మరిన్ని కార్యక్రమాలతో ముందుకు పోతామని తెలిపారు. సొసైటీ సభ్యులు సాధకలి, సలీం, జమీర్, యాషిన్, చరణ్, ఈరన్న, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ చిరంజీవి టెక్నీషియన్లు దొరబాబు, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రతలో పత్తి సాగు..రైతుకు లాభాలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** అధిక సాంద్రతలో రైతులు వారి పొలాల్లో పత్తి పంటను సాగు చేసుకుంటే గులాబీ రంగు పురుగు ఉధృతి తగ్గించి, సంవత్సరానికి రెండు పంటలు పండించుకొని అధిక దిగుబడులు సాధించి, లాభాలు పొందవచ్చని పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్, డిటిసి, ఏడిఏ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు వ్యవసాయ అధికారిణీ మదుమతి, వెల్దుర్తి మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్.అక్బర్‌భాషలు అన్నారు. ఈ సందర్భంగా గురువారం రామళ్ళకోట గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతు మాసుమ్‌వలి పొలంలో అధిక సాంద్రతలో పత్తిపంట సాగులో భాగంగా విత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సాంద్రత పద్ధతిలో ఎకరానికి 14814 మొక్కలతో పత్తిపంటను సాగు చేసుకోవచ్చన్నారు. అనంతరం గ్రామ రైతులు వారి పొలాలలో సాగు చేసుకున్న కంది, ఆముదం, పత్తి పంటలను పరిశీలించి, తెగుళ్ళు నుండి పంటలను రక్షించుకునేందుకు అందుకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని వ్యవసాయ పథకాలపై రైతుసేవా కేంద్రం సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించి, రైతులకు అందుబాటులో ఉండి వివిధ పంటలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పత్తిపంట విత్తు గురించి రైతుకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

## కేంద్ర బడ్జెట్ లో మహిళలకు పెద్దపీట వేయడం హర్షణీయం"

**బీజేపీమహిళా మోర్చా నంద్యాల జిల్లాఅధ్యక్షురాలు స్వాతి**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కేంద్ర బడ్జెట్ లో మహిళలకు పెద్దపీట వేయడం హర్షణీయమని బీజేపీమహిళా మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు స్వాతి అన్నారు. గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ2024-25 వార్షిక బడ్జెట్లో మహిళలకు మరియు బాలికలకు మూడు లక్షల కోట్లు కేటాయించడం పట్ల ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు ఆంధ్రప్రదేశ్ యొక్క అభివృద్ధికి 15 వేల కోట్ల రూపాయలు వెచ్చించడం అదే విధంగా మౌలిక వసతుల నిర్మాణం పునర్నిర్మాణంలో సహకారాలు అందించడం వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రకాశం జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయించడం అదేవిధంగా పోలవరం ప్రాజెక్టుకి పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగింది ఇందుకుగాను నంద్యాల జిల్లా మహిళా మోర్చా తరఫున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అరుణ, హరిప్రియ,శైలజ లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## జన సైనికులకు శుభాకాంక్షలు తెలిపిన ఇరిగెల



అభినందిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జనసైనికులు సభ్యత్వ నమోదుకార్యక్రమంలో దూసుకెళ్తున్నారని ఆళ్లగడ్డ తాలూకా జనసేన నాయకులుఇరిగెలరాంపుల్లారెడ్డి,ఇరిగెల సూర్యనారాయణరెడ్డిలు అన్నారు. గురువారం జనసేన కార్యాలయంలో రుద్రవరం మండలం ముత్తులూరు గ్రామానికి చెందిన అక్కల వెంకటరమణ జనసేన క్రియాశీలక సభ్యత్వంలో భాగంగా గురువారం నాటికి 120 మందికి పైగా సభ్యత్వం చేయించడంజరిగింది. ఈసందర్భంగా ఇరిగెల సోదరులు వెంకటరమణకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈసారిసభ్యత్వాలుఎక్కువ నమోదు చేయించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న జన సైనికులకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో జన సైనికులు మరింత చురుకుగా పని చేయాలన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తాలూకా యువ నాయకులు ఇరిగెల జయేంద్ర రెడ్డి, టౌన్ ఇంచార్జ్ మహబూబ్ హుస్సేన్, సజ్జల నాగేంద్ర, రంగస్వామి, మిద్దె రామ పుల్లయ్య, జనసేన తాలూకా ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య, జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెను ప్రకారం భోజనం చేయకపోతే కఠిన చర్యలు



బాలకార్మికురాలిని కస్తూరీబా పాఠశాలలో చేర్పిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ శ్యాముల్పాల్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కస్తూరీబా పాఠశాలలో నిర్వాహకులు మెను ప్రకారం బోజనం చేయక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ డైరెక్టర్ శ్యాముల్పాల్ అన్నారు. గుర వారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కస్తూరీ బా పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యబోధన ఎలా సాగుతుంది. మెనుప్రకారం మంచిభోజనం అందిస్తున్నారా లేదాఅని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఇప్పటి నుంచే విద్యార్థులు కష్ట పడి చదవాలని కోరారు. ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం చిన్నమరివీడు గ్రామానికి చెందిన బోయ సింధు అనే అమ్మం ముని కస్తూరీ భా పాఠశాలలో కలెక్టర్ స్పెషల్ పర్మిషన్ కింద చేర్పించారు. సింధు వారం లో మూడు రోజులు బడికి నాలుగు రోజుల కూలీ పనికి పోతున్నట్లు సమాచారం తెలుస కొని ఆ బాలికను కస్తూరీబా లో చేర్పించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ, కస్తూరీ బా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మలను కలిసిన కాతా రమేష్ రెడ్డి



**మిడుతూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో గురువారం మిడుతూరు మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామ నాయుడును కలిసి మిడుతూరు ఎత్తిపోతల పథకం, అలగనూరు రిజర్వాయర్ గురించి నియోజకవర్గ సమస్యలు గురించి వివరించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చి న వెంటనే మిడుతూర్ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు తాగునీరు అం దిస్తామని నియోజవర్గ ప్రజలకు హామీ ఇచ్చారని కాతా రమేష్ రెడ్డి మంత్రికి గుర్తు చేశారు. మాండ్రతోపాటు టీడీపీ నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, గిరీశ్వర్‌రెడ్డి, శివవర్ధన్‌రెడ్డి ఐటిడిపి కన్వీనర్ ఇంతియాజ్ భాషాతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతోపాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**మండల విద్యాశాఖాధికారిణీ ఇందిర**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**





3వ తరగతి విద్యార్థుల యాక్టివిటీని పరిశీలిస్తున్న ఎంఈఓ ఇందిర

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి విద్యతోపాటు, మధ్యాహ్న భోజన నిర్వహకులు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖాధికారిణీ ఇందిర అన్నారు. గురువారం మండల పరిధిలోని సూదేపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాల, జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ పాఠశాల నందు 3వ తరగతి విద్యార్థుల వర్క్ బుక్స్‌ను, వారి యాక్టివిటీలను పరిశీలించారు. అలాగే జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, 6వ తరగతి అకాడమిక్ స్టాండర్డ్స్‌ను ఆమె పరిశీలించారు.

### మహానందిలో పండించే అరటి పంటకు

# జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం

**– చెంచు గూడెం సమస్యలను పరిష్కరిస్తాం**

**– సేంద్రీయ వ్యవసాయానికి రైతులు ఆసక్తి చూపాలి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ**



మహానంది మండ లంలోని అరటి తోటలను పరిశీలిస్తున్న కలెక్టర్

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానందిలో పండించే అరటి పంటకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొని రావడానికి కృషి చేస్తామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ పేర్కొన్నారు. గురువారం మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామంలో బనానా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీని సందర్శించి అరటి ఉత్పత్తిదారులు నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బనగానపల్లె మామిడి పండ్లకు జియో టాగింగ్ ద్వారా దేశ స్థాయి గుర్తింపు లభించిందని మహానంది అరటికి కూడా జియో టాగింగ్ ద్వారా గుర్తింపు తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అరటి రైతులు తమ అనుభవాలకు తోడు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించాలన్నారు. సేంద్రీయ వ్యవసాయంపై మక్కువ చూపాలన్నారు. అరటి పంటలకు ఏపీ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటి ద్వారా మార్కెటింగ్‌కు కృషి చేయాలని ఉద్యానవనశాఖ అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న అరటి పంటలకు వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ వచ్చేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. రైతుల కోరిక మేరకు రూ.2లక్షల రుణాల పరిమితి పెంచేవిధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం అల్లీనగరం, బుక్కాపురం, శ్రీనగరం గ్రామాలలోని పసుపు పంటలను సందర్శించారు. సాగుకు అయ్యే ఖర్చులు, పంట సాగు విధానాన్ని రైతుల నుండి తెలుసుకున్నారు. అనంతరం మహానంది చెంచులక్ష్మి గూడెంను సందర్శించారు. గిరిజన రైతులు చేపట్టిన పండ్ల తోటలను సందర్శించి గిరిజనులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన గూడెం ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. గిరిజన సమస్యలపై మండల అధికారులతో వివరాలు సేకరించారు. అంగన్‌వాడి కేంద్రం ఎంత దూరంలో ఉంది, మండల వైద్యాధికారులు గూడెంను సందర్శిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపాలన్నారు. పాఠశాలల్లో ఫీజులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆర్ఓఎఫ్ఆర్ క్రింద మిగిలిన రైతులకు పట్టాల పంపిణీకి, విద్యుత్తు కనెక్షన్లు అందించేందుకు, గిరిజన గూడెం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు ఎకరాలకు ఒక్కొక్క ఫారం ఫండ్ తవ్వుకునేలా చర్యలు తీసుకోవాలని ఏపీడీని కలెక్టర్ ఆదేశించారు. అంతర్గత పంటలు వేస్తూ గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటునందించాలని అధికారులను ఆదేశించారు. వీరివెంట ఉద్యానవనశాఖ అధికారి నాగరాజు, మండల అధికారి శ్రీధర్, నాగేశ్వర రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ శివనాగ జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్, ఎంఈఓ రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందిచండి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొం దించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నిరుద్యోగ యువతకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కరువు మండలాల్లో, యాస్పిరేన్ బ్లాక్‌లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో ఉన్న పెద్ద పరిశ్రమలకు, కంపెనీలకు, వ్యాపార సంస్థలను సంప్రదించి వారి అవసరాలకు అనుగుణంగా జిల్లాలో ఉన్న నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పించి వారికి ఆ కంపెనీల్లో ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నైపుణ్య శిక్షణకు సంబంధించిన యాప్‌ను డెవలప్‌మెంట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు సలీంబాష, నాగశివలీల, దీప్తి, మారుతిప్రసాద్, రామలింగేశ్వర్, రమణ, వరలక్ష్మి, శామ్యూల్, శ్రీకాంత్, ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నామినేషన్ల పరిశీలన పూర్తి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ స్థాయి సంఘం కమిటీ సభ్యుల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. గురువారం నగర పాలక కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన కార్పొరేటర్ల సమక్షంలో మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు పరిశీలన చేశారు. నామినేషన్ పత్రాలన్ని సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించారు. అలాగే ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, క్లర్క్ శ్రీకాంత రామక్రిష్ణ పాల్గొన్నారు.



నామినేషన్లను పరిశీలిస్తున్న దృశ్యం

## ఆర్డియస్ ఆనకట్టకు చేరుకున్న డ్యాం నీరు

**– రైతు కళ్ళల్లో ఆనందం**

**– రిజర్వాయర్లకు నీటిని పంపిణీ చేయాలి**



ఆర్డియస్‌కు చేరుకున్న నీరు

**కోసిగి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యాంలో భారీఎత్తున నీరు చేరుకోవడం జరుగుతుంది. దీనితో తుంగభద్ర డ్యాంనుండి తుంగభద్ర నదికి నీటిని విడుదలచేసి మూడురోజులు కావస్తుంది. అయితే గురువారం మధ్యాహ్నం అగసనూరు సమీపంలో ఉన్న ఆర్డియస్ ఆనకట్టకు తుంగభధ్ర డ్యాంనీరు చేరుకోవడంతో ఆనకట్టవద్ద జలకళతో కళకళలాడుతుంది. తుంగభద్రడ్యాంనుండి మళ్ళీ 33గేట్లు ద్వారా నీటిని విడుదల చేసేఅవకాశాలు ఉండడంతో పొంగిపొర్లుతున్న సమయంలో రిజర్వాయర్లకు ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని పంపిణీచేయాలని రైతులు కోరుతున్నారు. అలాగే నదిలో నీరు ప్రవహించడంతో రైతు కళ్ళల్లో ఆనందం, ఆర్షం వ్యక్తంచేయడం జరిగింది.

## ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో ఉండాలి

**– జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్**



మాట్లాడుతున్న ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఆటోడ్రైవర్లు క్రమశిక్షణతో ఉండాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. గురువారం నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ఆటోడ్వైర్లుక ఆటో టాప్‌నెంబర్ల ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బళ్లారిచౌరస్తా, ప్రభుత్వ వైద్యశాల, ముఖ్యమైన కూడళ్లలో ఇతర వాహనాలకు, ప్రయాణీకులకు ఇబ్బంది కలిగే విధంగా ఆటోలు నడపవద్దన్నారు. రికార్డులు, ర్యాష్ డ్రైవింగ్ చసే ఆటోవాళ్ల వివారలను తెలిసి పోలీసులకు సహకరించాలన్నారు. ధృవప్రతాలు లేని ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ప్రజలకు అసౌక్యం కల్పించకుండా క్రమపద్ధతిలో వెళ్లాలన్నారు. ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోల్లో ఎక్కించుకోకూడదన్నారు. అతివేగం, మద్యం సేవించి ఆటోలు నడిపేవారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ విజయశేఖర్, ట్రాఫిక్ సీఐ గౌతమి, కర్నూలు టుటౌన్ సీఐ ఇంతియాజ్‌బాష, ట్రాఫిక్‌సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన కల్పించండి

**– రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జె.రాజేంద్రప్రసాద్**



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** బాలల హక్కులపై బాలులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ జె.రాజేంద్రప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఐసీడీసీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్స్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఆఫ్ ఆల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అధికారులతో జె.రాజేంద్రప్రసాద్ జిల్లా స్థాయి ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బాలలందరికీ బాలల హక్కులపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను నియంత్రించేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్య నేరమన్నారు. అనంతరం బాల్య వివామరాల నిషేధ చట్టం–2006కు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ పీడీ లక్ష్మమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రంగలక్ష్మి, అధికారులు సునీల్‌కన్నా, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే పనులు, ఇతర అంశాలపై

# గళం విప్పిన ఎంపీ బైరెడ్డి శబరి



ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే పనులపై తన గళం విప్పుతూ రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, కేంద్ర ఆహార ప్రజాపంపినీ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ ౦చానియాలతో పలు ప్రశ్నలను గుప్పించారు. గురువారం జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంకు రైల్వేకు సంబంధించిన అంశం ఎంతవరకు వచ్చిందని, ఏపీలో జాతీయ ఆహార భద్రత చట్టం అమలు వివరాలు తెలుపాలని కోరారు. కేంద్ర రైల్వే, సమాచార, బ్రాడ్‌కాస్టింగ్, ఎలక్ట్రానిక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి అడిగారు. ఏపీలో పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం వద్ద డేటా ఉందా వాటి వివరాలు తెలియాలని, శ్రీశైలం కొత్త రైలు మార్గాన్ని వేయడానికి ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను పూర్తి చేసిందా వాటి వివరాలు కాకపోతే దానికి గల కారణాలను తెలపాలని కోరారు. నంద్యాలలో డబ్లింగ్, విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయా అని ప్రశ్నించారు. మంత్రి అశ్విన్‌వైష్ణవ్ స్పందిస్తూ ఏపీలో పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్ ప్రాజెక్టులకు సంబంధించి రైల్వే ప్రాజెక్టు, రాష్ట్ర సరిహద్దుల్లో విస్తరించి ఉండవ చ్చు కాబట్టి రాష్ట్రాల వారీగా కాకుండా జోనల్ రైల్వే వారీగా రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయబడ్డాయని అమలు చేయబడతాయని వివరించారు. హైదరాబాద్–శ్రీశైలం మధ్య కొత్త రైలు మార్గం కోసం సర్వే జరిగిందని అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండడంతో ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లలేకపోయామన్నారు. రూ.3887.48కోట్లతో కొనసాగుతున్న గుంటూరు–గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో నంద్యాల భాగం. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.480కోట్ల వ్యయం ప్రతిపాదించబడిందన్నారు. 401కి.మీ ప్రాజెక్ట్ పొడవులో 313కి.మీ సెక్షన్ ప్రారంభించబడిందని మంత్రి పేర్కొన్నారు. నంద్యాలలో విద్యుద్దీకరణ పనులతో సహా ఏపీలో బ్రాడ్‌గేజ్ లైన్లు 100శాతం విద్యుద్దీకర ణ జరిగిందని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి సమాధానం చెప్పారు. అలాగే కేంద్ర వినియోగ దారుల వ్యవహారా లు, ఆహారంపై శబరి కొన్ని ప్రశ్నలకు కేంద్ర మంత్రి జయంతి భాయ్ సమాధానం చెబుతూ వన్‌నేషన్ వన్‌రేషన్‌కార్డుగా ప్రసిద్ధి చరెందిన రేషన్‌కార్డుల దేశవ్యా_ పోర్టబిలిటీ ఏపీ సహా మొత్తం 36 రాష్ట్రాలు యూటీలలో అమలు చేయబడ్డాయన్నారు.